

15వ వార్డులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



కాకతీయ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న గండ్ర

# అభివృద్ధిని చూడండి

- కారు గుర్తుకు ఓటేస్తే భూపాలపల్లి స్థితి మెరుగుపడుతుంది
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రణాళికతో అమలు చేస్తాం
- పదేండ్లలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం
- రూ. 120 కోట్లతో పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చినం
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 7 : అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే, భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ పరిధి 15వ వార్డు కాకతీయ కాలనీ, ఇందిరానగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గండ్ర ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు మంగళహారతులతో ఎమ్మెల్యేకు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం కాకతీయ కాలనీలోని పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే భూపాలపల్లి పట్టణం అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. నేడు పట్టణం ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నిలయంగా మారిందన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, రూ.120 కోట్లతో తాగునీటి సమస్యను తీర్చానన్నారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ గ్రౌండ్, వారాంతపు సంతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రణాళికతో అమలు చేస్తామనీ, భూపాలపల్లి మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గెలిస్తేనే సాధ్యమవుతుందన్నారు. మూడు గంటల కరెంట్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. భూపాలపల్లిలో వైద్య సేవలు విస్తరించామని, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతున్నదన్నారు. జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాలను తీసుకొచ్చి పట్టణ రూపురేఖలు మార్చానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే భూపాలపల్లి స్థితిగతులు మరింత మెరుగవుతాయన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ ధార పూలమ్మ, 15వ వార్డు పార్టీ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి దేవేంద్రా జనార్దన్ రెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షుడు మోకిడి అశోక్, నాయకులు బీబీచారి, బానోత్ జుమ్ములాల్, అల్లూరి కుమార్, బండారి రవి, కరీం, రఘోత్తంరెడ్డి, మోతె రాజు, బోయిన అనిల్ కుమార్, యూత్ నాయకులు బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, భాగ్య లక్ష్మి, తిరుపతమ్మ, బోడ పద్మ, వాసాల స్వప్న, శారద, టీబీజీకేఎస్ నాయకులు, పాల్గొన్నారు.




సభ ఏర్పాట్లపై స్థానిక నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

# 10న మంత్రి ఎర్రబెల్లి రెండోసెట్ నామినేషన్

- హాజరుకానున్న మంత్రులు హరీశ్‌రావు, సత్యవతిరాథోడ్
- పాలకుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహణ

పాలకుర్తి రూరల్, నవంబర్ 7: బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ నెల 10వ తేదీన రెండోసెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా పాలకుర్తిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సత్యవతిరాథోడ్ హాజరుకానున్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో సభా స్థలిని మంత్రి ఎర్రబెల్లి మంగళవారం పరిశీలించారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నాయకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా నిర్వహించే సభకు రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్, శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు హాజరవుతారని చెప్పారు. నామినేషన్ సందర్భంగా నిర్వహించే సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారన్నారు. ఈ కార్య ఎంపీపీ నల్లానాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాతా మధు

# వెంకట్రావు వెంట మన్యం జనం

- బీఆర్ఎస్ అభ్యర్థికి మహిళల ఘన స్వాగతం
- కారుకు జైకొట్టిన సత్యనారాయణ పురం, కలివేరు గ్రామాల్లోని 270 కుటుంబాలు
- పార్టీలోకి ఆహ్వానించిన తెల్లం, ఎమ్మెల్సీ మధుసూదన్

చర్ల, నవంబర్ 7 : భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు మన్యం ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా అపూర్వ స్వాగతం లభిస్తున్నది. మంగళవారం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్, బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు చర్ల మండలంలో పర్యటించారు. సత్యనారాయణపురం, కలివేరు గ్రామాలకు చెందిన 270 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా తాతా మధు, వెంకట్రావు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలన, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పాత, కొత్త వారు కలిసికట్టుగా పని చేసి వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలకేంద్రంలో చర్ల పద్మశాలి సంఘం నాయకులు మధు, వెంకట్రావును ఆహ్వానించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో 200 కుటుంబాలు పార్టీలో చేరారు. పర్యటనలో భద్రాచలం డివిజన్ సీనియర్ నాయకుడు మానె రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంక రాజు, ఎంపీపీ కోదండరామయ్య, సత్యనారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరాజు, ప్రచారకమిటీ అధక్షుడు కొటేరు శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా సీతక్క ఏం చేసింది?

- ప్రజా సమస్యలు పట్టించుకోనివారిని తరిమికొట్టాలె
- కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే
- పోడుదారులకు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే..
- ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి
- కొత్తగూడ మండలంలో ప్రచారం



బీఆర్ఎస్‌లో చేరినవారితో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

కొత్తగూడ, నవంబర్ 7: ములుగు ఎమ్మెల్యేగా సీతక్క రెండు పర్యాయాలు గెలిచి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, పెగడపల్లి, లడాయిగడ్డ, రామన్నగూడెం, ముస్మీ, చెరువుముందు తండా, వేలుబెల్లి, పోలారం, బత్తులపల్లి, గోపాలపురం గ్రామాల్లో నాగజ్యోతి ప్రచారం చేయగా వేలుబెల్లిలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయమాటలు చెప్తున్నారని ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిందన్నారు. పోడు రైతులకు రైతుబంధు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. పింఛన్లు సైతం పెంచి ఇస్తున్నట్లు వివరించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆర్వో ఎఫ్ఆర్ చట్టాన్ని తెచ్చి పోడు చేసుకుంటున్న రైతులు మూడు తరాల నుంచి ఆధారాలు తెమ్మంటే ఎలా తెస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారన్నారు. అలాంటి వారికి పట్టం కడితే మరో 50 ఏండ్లు వెనక్కి వెళ్లాల్సి వస్తుందన్నారు.

### గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇస్తాం

– ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ఎన్నో ఏండ్లుగా గిరిజనులతో మమేకమై జీవిస్తున్న గిరిజనేతరులకు సైతం పోడు భూములపై హక్కులు కల్పించాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో విడుదల చేశారని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేలుబెల్లి ప్రచారంలో మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం ఏజెన్సీలో రైతులకు పాకాల నీటిని అందించి సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లో రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రచారంలో ఓడీసీఎం వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, కంది అనిల్‌రెడ్డి, బానోత్ నెహ్రూ, సర్పంచులు, ఎంపీటీసీలు, సంతోషరాణి, రమేశ్ పాల్గొన్నారు. కాగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న నాగజ్యోతి